63090 29063

# తమసోమా జ్యోతిర్గమయా...

చీకటినుంచి వెలుగులోనికి

Monthly magazine of Karimnagar Lions Club , Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital, Rekurthi, Karimnagar

Published by Lion Konda Venu Murthy pmjf, Chairman, Lions Club of Karimnagar, Dr. Bhaskar Madhekar Charitable Eye Hospital

Technical Support by Lion Galipelli Venkat, LC Karimnagar Manair

సర్వేంద్రియానాం నయనం ప్రధానం

## చైర్మెన్ గారి సందేశం

ప్రియమైన లయన్ మిత్రులకు నమస్తే

మన లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, డా. భాస్కర్ మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి 1988 లో దివంగత లయన్ Dr భాస్కర్ మాఢెకర్ గారు ప్రారంభించారు. ఈ ఆసుపత్రి గూర్చిన సమగ్ర సమాచారం తెలియచేయటానికి **తమసోమా జ్యోతిర్గమయా** ఈ–పత్రిక ద్వారా మీ ముందుకు వస్తున్నాము. ఈ పత్రిక ద్వారా ఆసుపత్రి లో జరుగుతున్న విషయాలు, సౌకర్యాలు, నేత్రవైద్య శిభిరాలు మరియి ఇతర సేవలు మీకు ప్రతి నెల తెలియచేయడం జరుగుతుంది. మా యొక్క ఈ ప్రయత్నాన్ని మీరు స్వాగతించి ఆదరిస్తారని ఆశిస్తున్నాము. మీతో కలిసి మన ఈ ఆసుపత్రిని మరింత ప్రగతి పథం లోకి తీసుకెళదాము మన ప్రాంతంలోని ప్రజలకు అత్యుత్తమమైన నేత్ర వైద్య సేవలు అందించడానికి మీయొక్క సహాయ సహకారాలు కోరుచున్నాము. లయన్స్ గా మనమందరం గర్వపడే విధంగా ప్రజలకు చేరువై సేవలలో అగ్రగామిగా నిలుద్దామని ఆశిస్తూ.....

మీ

లయన్ కొండా వేణు మూర్తి

చైర్మన్– లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్, డా. భాస్కర్ మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి , రేకుర్తి.

Email: kvm5678@gmail.com

Mobile: 63097 20222

## లయన్ మిత్రులకు స్వాగతం

లయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ వారిచే అక్టోబర్ 18, 1973 వ సంవత్సరంలో ఏర్పాటు చేయబడిన కరీంనగర్ లయన్స్ క్లబ్ ఎన్నో సేవాకార్యక్రమాలు చేస్తూ కాంతి ఆసుపత్రిఏర్పాటు చేయాలన్నీ కోరికతో ఛార్టర్ అధ్యక్షుడు దివంగత లయన్ డా. భాస్కర్ మాఢెకర్ గారు ఎంతో కృషిచేసి 1988 సంవత్సరంలో పేద ప్రజలకు ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నేత్రవైద్య సేవలు అందించడానికి లయన్స్ ఉదార కంటి ఆసుపత్రి ప్రారంభించడం జరిగినది. కరీంనగర్ శివారు లోని రేకుర్తి గ్రామంలో గల 3 ఎకరాల ప్రభుత్వ భూమిని కొనుగోలు చేసి ప్రభుత్వ మరియు ప్రభుత్వేతర సంస్థల సహకారంతో నిర్మించి LCIF నిధులతో ప్రారంభించబడినది. దివంగత లయన్ డా. భాస్కర్ మాఢెకర్ గారు ఈ ఆసుపత్రికి మొదటి చైర్మెన్ గా సేవలందించారు. స్వయంగా డాక్టర్ కావడం, పేద ప్రజలకు సేవ చేయాలన్న తపన కలిగిన దివంగత లయన్ డా. భాస్కర్ మాఢెకర్ గారు చేసిన కృషి వలన ఆసుపత్రి ప్రారంభనుండి దినదినాభివృద్ధి చెందుతూ తన పరిధిని విస్తరించుకుంటూ వేలాది మందికి కంటి చూపును మరియు నేత్ర సంబంధ సేవలను అందిస్తూ వస్తున్నది. లయన్స్ ఉదార కంటి ఆసుపత్రి గ్రామీణ ప్రాంత మహిళలు మరియు వృద్దుల సౌలభ్యం కోసం గ్రామాలలో నేత్ర వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి అవసరమున్న వారిని ఆసుపత్రికి స్వంత వాహనంలో తీసుకొచ్చి వైద్యసేవలందించి వారిని మళ్ళీ గ్రామానికి చేరవేస్తున్నది. అవుట్ పేషెంట్ మరియు ఇన్ పేషెంట్ సేవలను పేదలకు ఉచితముగా అందిస్తున్నది. అంతే కాకుండా ఇతరులకు కూడా కేవలం నామ మాత్రపు రుసుములతో అత్యుత్తమ సేవలందించడం జరుగుతున్నది. తన సేవల ప్రయాణంలో ఎన్నో రికార్డులను స్వంతం చేసుకుంటూ ఎప్పటికప్పుడు తన సేవలను నవీకరించుకుంటూ ఇప్పటివరకు సుమారుగా లక్షా అరవై వేల నేత్ర శస్త్ర చికిత్సలు విజయవంతంగా నిర్వహించడం జరిగినది. ఎంతో నైపుణ్యంతో పాటు సేవాభావం కలిగిన డాక్టర్లు, పారా మెడికల్ మరియు ఇతర సిబ్బందితో గత 35 సంవత్సరాలుగా విజయవంతంగా ప్రజలకు సేవలందిస్తూ ఈ ప్రాంతంలో లయన్స్ క్లబ్ అంటే కాంతి ఆసుపత్రి అనే విధంగా ప్రాచుర్యం పొందింది. లయన్స్ సేవలలో ముఖ్యమైనదిగా భావించే కంటి సమస్యలు మరియు అంధత్వ నిర్మూలనకై ఏర్పడిన ఈ సంస్థ సేవలు మరింత విస్తృత పరుచుకుంటూ వస్తున్నది. ఇటీవలే డయాబెటీస్ రెటినోపతి, గ్లకోమా మరియు మెల్ల కన్ను నిర్ధారణ మరియు చికిత్సలు ప్రత్యేక నిపుణులైన డాక్టర్లచే నిర్వహించడం ప్రారంబించడం జరిగినది. కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి సేవలు లయన్స్ మిత్రులందరికి తెలియజేయాలనే తలంపుతో చైర్మెన్ కొండా వేణు మూర్తి గారు ప్రతి క్లబ్బునుండి ముఖ్య నాయకులను ఆహ్వానించి ఆసుపత్రి సేవలను వివరించడం జరిగినది. సామాన్య ప్రజలకు ముఖ్యంగా పేద ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూర్చే సేవలందిస్తున్న ఈ సంస్థ కు అందరూ సహకరించాలని చైర్మెన్ గారు పిలుపు ఇవ్వడం జరిగినది. అంధత్వ నిర్మూలనకై పాటుపడే మన లయన్స్ సంస్థకు మరింత ప్రాచుర్యం తెచ్చేలా నేత్ర వైద్య సేవలు అందించాలని దానికి అందరూ తోడ్పాటు అందించాలని కోరుకుంటున్నాము

## OUR MANAGING TEAM

| | |
|---|---|
| <br>కొండ వేణుమూర్తి<br>చైర్మెన్ | <br>చిదుర సురేశ్<br>వైస్ చైర్మెన్ |
| <br>కె ప్రకాష్ హోల్ల<br>కార్యదర్శి | <br>బొమ్మా పవన్<br>కోశాధికారి |

### ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు

| | | |
|---|---|---|
| <br>డా. టి. మురళీధర రావు | <br>Er. కోల అన్నారెడ్డి | <br>డా. A. అనంత రెడ్డి |

### ఎక్స్ ఆఫీసియో ట్రస్టీలు

| | | |
|---|---|---|
| <br>పెద్ది విద్యాసాగర్<br>క్లబ్ అధ్యక్షులు | <br>మెతుకు సత్యం<br>కార్యదర్శి | <br>బొడ్ల కృష్ణ<br>కోశాధికారి |

నైపుణ్యంతో పాటు సేవా భావం కలిగిన మా డాక్టర్ల బృందం

| | | |
|---|---|---|
| <br>డా. విజయ్ దేశ్ ముఖ్<br>MBBS, DOMS | <br>డా. పి శ్వేత<br>M.S. OPTHAL | <br>డా. M స్వాతి<br>MBBS, D.O. |
| <br>డా. కె హారిక<br>MBBS, D.O. | <br>డా. స్వాతి శ్రీ<br>M.S., OPTHAL | <br>డా. మైమున మహావిశ్<br>MBBS, D.O. |

Message from Babu Rao



సర్వేంద్రియానం నయనం ప్రధానం అన్న వేద వాక్కుకు ప్రతీకగా నిలుస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని సదుద్దేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ వారు రేకుర్తిలో 1988లో ప్రారంభించిన లయన్స్ క్లబ్ అఫ్ కరీంనగర్ డాక్టర్ భాస్కర్ మడేకర్ చారిటేబుల్ లయన్స్ ఐ హాస్పిటల్ ఎన్నో రకాల కంటి సమస్యలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎంతో కీర్తి గడించింది.

గత 34 సంవత్సరాలుగా నిర్విరామంగా వైద్య సేవలు అందిస్తూ ఏడున్నర లక్షలకు పైగా ప్రజలకు నేత్ర పరీక్షలు చేసి ఒక లక్ష 60 వేలకు పైగా కంటి ఆపరేషన్లు చేసి చూపు ప్రసాదించిన ఘనత ఈ కంటి ఆసుపత్రిది. కరీంనగర్ పరిసర ప్రాంతాలలో ఎనిమిది వందలకు పైగా కంటి వైద్య శిబిరాలను నిర్వహించి మారుమూల ప్రాంత ప్రజలకు సైతం తమ సేవలు అందిస్తున్న రేకుర్తి కంటి ఆసుపత్రి సేవలు ప్రశంసనీయం.

పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొండా వేణుమూర్తి గారి ఆధ్వర్యంలో కంటి ఆసుపత్రి మేనేజింగ్ కమిటీ పాఠశాల విద్యార్థులకు సైతం తమ సేవలు విస్తరింప చేయటం నిజంగా అభినందనీయం. తమ సోమ జ్యోతిర్గమయా మాసపత్రిక ద్వారా తమ ఆసుపత్రి సేవలు ప్రజల్లోకి తీసుకువెళ్లి మరింత మంది ప్రజలకు చేరువ కావటానికి మీరు చేస్తున్న ప్రయత్నం అభినందనీయం. మానవతా దృక్పథంతో మీరు నిర్వహిస్తున్న ఈ సేవా యజ్ఞంలో ముమ్మందుకు సాగిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని మనస్ఫూర్తిగా తెలియజేసుకుంటున్నాను.

ఘట్టమనేని బాబూ రావు

LCIF Area Leader – CA6E (MD 320)

Message from Sunil Kumar





మూడున్నర దశాబ్దాల అవిశ్రాంత సేవలో పునీతం కరీంనగర్ చారిటబుల్ లయన్స్ కంటి ఆసుపత్రి కరీంనగర్ కేంద్రంగా చేసుకొని గ్రామీణ పేదలకు ఉచిత నేత్ర సంబంధ వైద్య సేవలు అందించాలనే సదుద్దేశంతో ఒక లయన్స్ కంటి ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని లయన్: డా: భాస్కర్ మాడేకర్ కలలు కన్నారు. వారి స్వప్న సాకారానికి స్పందించిన జిల్లా ప్రభుత్వ యంత్రాంగం రేకుర్తి గ్రామ సమీపాన అందించిన 3 ఎకరాల స్థలాన్ని వెంటనే అందించడంతో ఆ ప్రాంతంలో "లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ చారిటబుల్ కంటి ఆసుపత్రి ట్రస్ట్" ద్వారా 20 ఫిబ్రవరి 1988న నాటి కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహరావు చేతుల మీదుగా ప్రారంభించబడిన ఆసుపత్రి నేటికి 1.60 లక్షల ఐఓయల్ ఆపరేషన్లను నిర్వహించి అప్రతిహతంగా తన విశిష్ట సేవలను గ్రామీణ పేదలకు అందిస్తూనే ఉన్నది.

నేడు 100 పడకల ఆసుపత్రిగా అవతరించిన ఆసుపత్రి "డయాబెటిక్ రెటినోపతి వైద్య సేవలను" కూడా అందుబాటులోకి తేవడం హర్షదాయకం. నాడు రేకుర్తి చారిటబుల్ లయన్స్ ఐ హాస్పటల్ అవసరాన్ని గుర్తించిన "రాయల్ కామన్ వెల్త్ సొసైటీ ఫర్ బ్లైండ్", "జిల్లా పరిషత్ మినరల్ సెస్ ఫండ్", "టిజికెపి స్కీమ్ ఆఫ్ ఏపీ" లాంటి సంస్థలు, అనేక మంది దాతల ద్వారా నిధులు సేకరించి ప్రారంభించిన ఆసుపత్రి నేడు పీడిజీ లయన్ కొండా వెణుమూర్తి, ఆసుపత్రి ట్రస్ట్ చైర్మన్ నాయకత్వంలో తమ సేవాహస్తాలను నిరంతరం పూర్వ కరీంనగర్, ఆదిలాబాదు జిల్లాల్లో విస్తరిస్తూ నిరుపేదల పక్షపాతిగా చూపును ప్రదానం చేయడంలో ఎనలేని సేవలను అందించడం అభినందనీయం. ఇలాంటి అమూల్య సేవలను బడుగువర్గాల అవసరార్ధులకు అందిస్తున్న రేకుర్తి లయన్స్ కంటి ఆసుపత్రి మన 320జీ జిల్లాకే కాకుండా మన 320 మల్టిపుల్‌కు కూడా తలమానికంగా నిలుస్తూ ఖ్యాతిని ఆర్జించిపెడుతున్నదని తెలుపుటకు సంతోషంగా ఉన్నది. ఈ ఆసుపత్రి రానున్న సంవత్సరాల్లో తమ విభాగాలను, పడకలను, ఉచిత సేవలను అందించడానికి కృషి చేయాలని నిండు మనసుతో కోరుకుంటూ...

పియంజెయఫ్ లయన్ రిక్కల నారాయణ రెడ్డి
జిల్లా గవర్నర్, 320 జీ
కరీంనగరం

# క్లబ్బు నాయకుల ఆసుపత్రి సందర్శన

కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. భాస్కర్ మాదేకర్ ఉదార నేత్ర వైద్య ఆసుపత్రి యొక్క వైద్యసేవలను లయన్ నాయకులకు ప్రత్యక్షముగా చూపించాలనే ఉద్దేశ్యంతో లయన్స్ జిల్లా 320G లోని ముఖ్యమైన నాయకులతో పాటు క్లబ్బు అధ్యక్ష, కార్యదర్శులను తేదీ 10.01.2023 రోజున రావాల్సిందిగా ఆహ్వానించడం జరిగినది. మా పిలుపునకు అనూహ్యమైన స్పందన లభించినది. ముఖ్య నాయకులతో సుమారుగా 45 క్లబ్బులనుండి అధ్యక్ష కార్యదర్శులు ఇతర నాయకులు సుమారు 90 మంది హాజరై ఆసుపత్రిలోని  అత్యాధునికమైన నేత్ర వైద్య  సదుపాయాలను సందర్శించడం జరిగినది.  డా. శ్వేత పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ఆసుపత్రిలో ఆధునిక పద్ధతిలో జరుగుతున్న చికిత్సా విధానం గూర్చి మరియు సదుపాయాల గూర్చి చక్కగా వివరించడం జరిగినది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆసుపత్రి చైర్మెన్ కొండా వేణు మూర్తి, జిల్లా గవర్నరు రిక్కల నారాయణ రెడ్డి, ఉప గవర్నర్లు హన్మాండ్ల  రాజి రెడ్డి, నడిపెల్లి వెంకటేశ్వర్ రావు, ఆసుపత్రి వైస్ చైర్మెన్ చిదుర సురేశ్, ఆసుపత్రి కోశాధికారి బొమ్మా పవన్, GAT కో–ఆర్డినేటర్స్ ఇతర నాయకులు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు



లయన్ నాయకులతో సమావేశం



ఆసుపత్రిలోని ఆధునిక మెషిన్లను చూపిస్తున్న చైర్మెన్



లయన్ నాయకులతో సమావేశంలో ఆసుపత్రి గురించి వివరిస్తున్న చైర్మెన్

ఆసుపత్రి ప్రారంభం, 20 ఫిబ్రవరి 1988, నుండి జనవరి 2023 వరకు వరకు నిర్వహించిన నేత్ర చికిత్స మరియు శస్త్ర చికిత్సల వివరాలు:

| | |
|---|---|
| అవుట్ పేషెంట్ సేవలు | :727892 |
| ఉచిత నాన్ IOL ఆపరేషన్లు | : 18842 |
| చెల్లింపు నాన్ IOL ఆపరేషన్లు | : 4288 |
| ఉచిత క్యాంపు IOL ఆపరేషన్లు | : 70482 |
| చెల్లింపు IOL ఆపరేషన్లు | : 49023 |
| ఫాకో ఆపరేషన్లు | : 5967 |
| మైనర్ ఆపరేషన్లు | : 8959 |
| మొత్తం | : 157561 |

ఇప్పటివరకు గ్రామాలలో 8646 క్యాంపులు నిర్వహించడం జరిగినది

అక్టోబర్ 31, 2022 రోజున కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాదెకర్ చారిటేబుల్ కంటి ఆసుపత్రి చరిత్రలో ఒక గొప్ప అధ్యాయం లిఖించబడినది. ఒకే రోజు 124 శస్త్ర చికిత్సలను ఏక కాలంలో చేసి చరిత్ర సృష్టించారు మా డాక్టర్ల బృందం. ఎంతో అకుంటిత దీక్ష, పట్టుదల, చిత్తశుద్ధి మరియు సాధించాలన్న సంకల్పంతో పాటు సేవాభావం కలిగిన డాక్టర్లచే ఈ ఘనతను సాధించడం సాధ్యమయింది. వారందరికి ప్రత్యేక అభినందనలు.



## ప్రత్యేక నేత్ర సేవలు మరియు నిపుణులైన డాక్టర్ల సందర్శన సమయాలు

గ్లాకోమా, డయాబెటీస్ రేతినోపతి మరియు మెల్లకన్ను లకు సంబందించిన నిర్ధారణ మరియు చికిత్సల కొరకు ప్రత్యేక నిపుణులైన వైద్యులు ఈ కింద తెలిపిన రోజులలో మన లయన్స్ ఉదార కంటి ఆసుపత్రి లో అందుబాటులో ఉంటారు.

ఫిబ్రవరి 2, 2023 మరియు 16 రోజున దయాబెటీస్ రెటీనా సేవలు

ఫిబ్రవరి 2 రోజున గ్లకోమా సేవలు

ఫిబ్రవరి 7 రోజున మెల్లకన్ను సేవలు



గ్లకోమా పరీక్ష నిర్వహిస్తున్న డాక్టర్ బచ్చు సింధు



డయాబెటీస్ రెటినోపతి పరీక్ష నిర్వహిస్తున్న డా. A. పావని రెడ్డి



పరీక్షల కోసం వేచి చూస్తున్న పేషెంట్లు



రోగిని స్కానింగు చేస్తున్న టెక్నీషియన్



పరీక్ష చేస్తున్న డాక్టర్


# నేత్రజ్యోతి

...కంటి చూపును బహుమతిగా ఇవ్వండి

మేము చేస్తున్న నేత్ర యజ్ఞం లో భాగంగా సేవా భావం కలిగిన మిత్రులందరిని భాగస్వామ్యం చేయాలనే తలంపుతో నేత్రజ్యోతి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు కేవలం రెండు వేల రూపాయలు చెల్లించినట్లయితే వారి పేరుమీద కానీ లేదా వారు సూచించిన వారి పేరు మీద కానీ ఒక నిరుపేదకు ఒక IOL సర్జరీ చేయడం జరుగుతుంది. ఇలా ఎంతమందికైనా రెండువేల చొప్పున ఇచ్చి పేదవారికి కంటి చూపును బహుమతిగా ఇవ్వండి. ఒక అంధుడికి చూపు ప్రసాదించడం కన్నా గొప్ప దానం ఇంకేముంటుంది.

మీయొక్క పుట్టినరోజు, పెళ్లిరోజు లేదా మీ పిల్లల పుట్టినరోజు సందర్భంగా మీరు రెండు వేలు విరాలమిచ్చి ఒక పేదవాడికి చూపును బహుమతిగా ఇవ్వండి.

మీయొక్క విరాళాలను పంపించడానికి 8978844677 కు కాల్ చేయండి



<table>
<tr><td></td><td></td></tr>
<tr><td><br>శస్త్ర చికిత్స నిర్వహిస్తున్న డాక్టర్లు</td><td><br>ఆపరేషన్ థియేటర్ లో రోగితో డాక్టర్</td></tr>
<tr><td>జనవరి మాసంలో 706 మందికి నేత్రా వైద్యం అందించడం జరిగినది. 2023 జనవరి నెలలో నిర్వహించిన క్యాంపులు, నేత్ర చికిత్స మరియు శస్త్ర చికిత్సల వివరాలు:<br><br>చెల్లింపు చికిత్సలు<br>ఫాకో ఆపరేషన్లు :138 ( పురుషులు 50, స్త్రీలు 88)<br>IOL ఆపరేషన్లు :236 (పురుషులు 136, స్త్రీలు 100)<br>Non IOL ఆపరేషన్లు : 4 (పురుషులు 1, స్త్రీలు 3)<br><br>ఉచిత చికిత్సలు<br>IOL ఆపరేషన్లు :303<br>Non IOL ఆపరేషన్లు :3</td><td>జనవరి మాసంలో ఈ కింది ప్రదేశములలో ఉచిత నేత్రవైద్య శిభిరాలను నిర్వహించడం జరిగినది<br>కరీంనగర్ : 6 క్యాంపులు<br>మెట్ పల్లి : 2 క్యాంపులు<br>గూడెం : 1 క్యాంపు<br>పెద్దపల్లి : 1 క్యాంపు<br>రాగంపేట్ : 1 క్యాంపు<br>లక్సెట్టిపేట్ : 2 క్యాంపులు<br>కోరుట్ల : 2 క్యాంపులు<br>గోదావరిఖని : 1 క్యాంపు<br>చిల్వకోడూర్ : 1 క్యాంపు<br>వెంకట్రావుపల్లి : 1 క్యాంపు<br>వేములకుర్తి : 1 క్యాంపు</td></tr>
</table>

<table>
<tr><td colspan="2">నేత్ర వైద్య శిబిరాల సమాచారం</td></tr>
<tr><td>

సెంటినరీ కాలనీ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో వెంకట్రావుపల్లే గ్రామంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరం</td>
<td>

ఇబ్రహీంపట్నం లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో ఇబ్రహీంపట్నం గ్రామంలో నిర్వహించిన నేత్ర వైద్య శిబిరం</td></tr>
<tr><td>
మెట్ పల్లి లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో మెట్ పల్లి పట్టణం లో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం</td>
<td>
కరీంనగర్ మంకమ్మతోట లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో కరీంనగర్ లోని ప్రభుత్వ పాఠశాలలలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం</td></tr>
<tr><td>
కొరుట్ల కోటినవదుర్గ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో కోరుట్ల పట్టణంలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం</td>
<td>
కరీంనగర్ బొమ్మకల్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో బొమ్మకల్ లో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం</td></tr>
<tr><td>
కథలాపూర్ లయన్స్ క్లబ్ ఆద్వర్యంలో సిరికొండ గ్రామంలో నిర్వహించిన నేత్ర వైద్య శిభిరం</td>
<td>
వేములకుర్తి గ్రామ పేషెంట్లు</td></tr>
<tr><td></td><td></td></tr>
</table>

ఆసుపత్రి ఆవరణలో రిపబ్లిక్ డే సెలెబ్రేషన్స్









## కరీంనగర్ లయన్స్ క్లబ్ డా. మాఢెకర్ ఉదార కంటి ఆసుపత్రి, రేకుర్తి

మా హాస్పిటల్ గత 35 సంవత్సరాల నుండి కంటి సంరక్షణ మరియు కంటిశుక్లం సమస్యలను తగ్గించడంలో గ్రామస్తులకు అవగాహన కల్పిస్తోంది

అన్ని ఫాకోఎమల్సిఫికేషన్ శస్త్ర చికిత్సలు కేవలం నామమాత్రపు రేటుతో అత్యాధునికమైన కంటి సంరక్షణను అందిస్తుంది.

ప్రతి నెలా క్రమం తప్పకుండా SICS శస్త్రచికిత్సలు చేస్తున్నాము

వారానికి మూడుసార్లు ప్రజలవద్దకు వెళ్ళి క్యాంపులను నిర్వహిస్తున్నాము

నేత్రా శిభిరాలలో మాత్రమే కాకుండా వారానికి 2 రోజులు ఉచిత వాక్ ఇన్ శస్త్రచికిత్సలు చేస్తున్నా .

మధుమేహం, రక్తపోటు మరియు రెటీనా సమస్యలకు మేము చికిత్స చేస్తున్నాము.

ఇన్ పేషెంట్లకు సరిపడా మొత్తం 80 పడకలు అందుబాటులో ఉన్నాయి

మొత్తం ఆపరేషన్ థియేటర్లు 8 మరియు 9 OT టేబుల్స్ అందుబాటులో ఉన్నాయి

మొత్తం వైద్యులు 5

మొత్తం సిబ్బంది 43

ISO 9001 సర్టిఫికెట్ పొందడం జరిగినది

ISO 9001 గ్రీన్ సర్టిఫికేట్ పొందడం జరిగినది

రోగులను రవాణా చేయడానికి 2 బస్సులు ఉన్నాయి

ఆసుపత్రి 3 ఎకరాల్లో విస్తరించి ఉంది

ఆసుపత్రికి ఇచ్చే విరాళాలు ఇన్ కమ్ టాక్స్ 80G నుండి మినహాయించబడ్డాయి